# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.**<u>05.05.2025.</u>**

**<u>మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 5000 వేల రూపాయలు జరిమానా విధించిన పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి వి. భవాని గారు.</u>**

భవానిపురం పోలీసు స్టేషన్ పరిదిలో ఫిర్యాది తన మానువరాళ్లతో కలిసి జీవిస్తున్నట్లు, ఫిర్యాది కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు ఈ క్రమంలో **<u>ది.13.06.2020</u>** తేదీన ఫిర్యాది పెద్ద మానువరాలు అయిన బాలిక (8 సం.) ఆడుకుంటానికి బయటకు వెళ్ళి ఎంతకూ రాకపోవడంతో చుట్టుపక్కల వెతుకుతున్న సమయంలో భవానిపురం ఔట్ ఏజెన్సీ సమీపంలోని ఒక పాడుబడిన ఇంటిలో ఫిర్యాది ఇంటి సమీపంలో నివసించే మట్టి సుబ్బారావు (60సం.) అనే వ్యక్తి సదరు బాలికను సృహ తప్పేలా చేసి తన ఫ్యాంట్ తీసి బాలికతో అసభ్యకరంగా ప్రవర్తిస్తుండగా ఫిర్యాది చూసి గట్టిగా అరిచినట్లు వెంటనే అక్కడ నుండి అతను పారిపోయినట్లు, బాలికను ఇంటికి తీసుకువెళ్లి సృహలోకి వచ్చిన తరువాత భవానిపురం పోలీసు స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా భవానిపురం పోలీసు వారు క్రైమ్ నెంబర్ 551/ 2020 U/s 376 AB IPC & sec 6 of POCSO act గా కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించిన్నారు.

అప్పటి పశ్చిమ ఎ.సి.పి. శ్రీ కె.సుధాకర్ గారు సదరు కేసును ధర్యాప్తు చేసి **<u>ది.16.06.2020</u>** తేదీన నిందితుడైన భవానిపురం ఔట్ ఏజెన్సీ ఏరియాకు చెందిన మట్టి సుబ్బారావు (60 సం.) ను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగింది.

విచారణ అనంతరం నిందితుడు అయిన మట్టి సుబ్బారావు (65 సం.) పై నేరం ఋజువైనందున **<u>ది.05.05.2025</u>** వ తేదీన విజయవాడ POCSO Court, జడ్జి శ్రీమతి వి.భవానీ గారు నిందితుడుకి ఇరవై సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 5000 వేల రూపాయలు జరిమాన విధించడం జరిగింది. బాధిత బాలికకు 5లక్షల రూపాయలు నష్టపరిహారం వచ్చేవిధంగా చూడాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీస్ అధారిటీ వారిని ఆదేశించడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి వి.కృష్ణ వేణి గారు, అప్పటి పశ్చిమ ఎ.సి.పి. శ్రీ కె.సుధాకర్ గారు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ శ్రీ జగదీశ్వరరావు గారు, ప్రస్తుత భవానిపురం పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ ఉమామహేశ్వర రావు గారు మరియు, సి.ఎమ్.యస్. సిబ్బంది పర్యవేక్షణలో 13 మంది సాక్షులను విచారించడం జరిగింది.

*** * ***